www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 27, ఫిబ్రవరి 2025 పేజీలు: 04



# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



## మహా అన్నదానాన్ని ప్రారంభించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-ఫిబ్రవరి 26:

మహాశివరాత్రి వేడుకల్లో సాధారణ భక్తురాలిగా ప్రజలకు ఏర్పాటు చేసిన ఆటోలో వెళ్లి శ్రీ సోమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి మహన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి. బుధవారం మండల కేంద్రంలోని స్వయం భూ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఆవరణలో ఇన్చారభక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల నుండి, పట్టణాల నుండి వచ్చే ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఝాన్సీరెడ్డి ప్రారంభించి భక్తులు, పారిశుధ్య కార్మికులతో కలిసి



భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భక్తుల మధ్య సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మనం అందరికి అన్నదానం చేయడం ఒక గొప్ప సంప్రదాయమని భక్తులకు ఆహారం అందించడం వారి కష్టాలను తీర్చడం మన బాధ్యతని ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు తేవాలని మనం ఇక్కడ వచ్చామని శివరాత్రి రోజు ఒక పుణ్యకార్యంగా అందరూ భక్తిశ్రద్ధలతో ఉండాలని ప్రజలు ప్రతి ఒక్కరికీ సహాయం చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ పాలకుర్తి కొడకండ్ల మండలాల అధ్యక్షులు గిరగానీ కుమారస్వామి ధరావత్ సురేష్ నాయక్  నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.








# నంది కంది లో వైభవ్వేత్తంగా మహాశివరాత్రి ఉత్సవాలు





## భక్తులకు ఉచిత పండ్ల పంపిణీ

ఫోకస్ న్యూస్ ( సదాశివపేట ) ఫిబ్రవరి 26

సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించేందుకు భక్తులు పెద్ద ఎత్తునహపాల్గొన్నారు. మరియు పట్టణంలోని ఈశ్వర మార్కండేయ మందిరం.హొ రామలింగేశ్వరమందిరం. శంభు లింగేశ్వర మందిరం. భ్రమరాంబ సమేత మల్లికార్జున ఆలయం. చెన్న బసవేశ్వర. ఎడ్ల బజార్ బసవేశ్వర మందిరం.హొశ్రీ సంగమేశ్వర మందిరం ఆలయహొ కమిటీహొ భక్త బృందం ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లింగానికి రుద్రాభిషేకం బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నంది కంది లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు రాచర్ల విజయభాస్కర్ రెడ్డి, రఘువీరా రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ప్రవీణ్ గౌడ్, శివరాం, ఈశ్వరప్ప, సతీష్, వీరన్న, సాయిరాం ఆధ్వర్యంలో ఉచిత పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు ఉచిత పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, శ్రీరామలింగేశ్వర స్వామివారి దయవల్ల ప్రతి సంవత్సరం ఉచిత పండ్ల కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.



## పది సంవత్సరాలుగా దిగ్విజంగా కొనసాగుతున్న ఉచిత పండ్ల పంపిణీ

ఫోకస్ న్యూస్ ( సదాశివపేట ) ఫిబ్రవరి 26

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని స్థానిక ఈశ్వర మార్కండేయ మందిరంలో సదాశివపేట పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పిల్లోడి జయమ్మ, మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు గత 10 సంవత్సరాలుగా దిగ్విజయంగా కొనసాగుతున్న ఉచిత పండ్ల పంపిణీ కార్యక్రమం కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మరియు మాజీ వైస్ చైర్మన్ గార్లు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని దేవదేవుడైన ఆ పరమశివుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు, ఆత్మీయులు, రాణా ప్రతాప్ యూత్ సభ్యులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులకు పట్టం కట్టండి

## బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు దర్జీ సుధాకర్

ఫోకస్ న్యూస్ (సదాశివపేట ) ఫిబ్రవరి 26

కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులైన విద్యావంతులు మేధావులు డాక్టర్లు లాయర్లు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు ఆలోచించి భావితరాలకు బాసటగా నిలిచే భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి (పట్టభద్రుల ఎమ్మెల్సీ) మల్కా కొమురయ్య (టీచర్స్ ఎమ్మెల్సీ) గార్లకు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు దర్జి సుధాకర్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలు పూర్తయిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండ కుంటి సాకులు



చెప్తు ప్రతిపక్షంపై బురదజల్లుతూ కాలయాపన చేయడానికి సరిపోయిందని అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే రెండు లక్ష ఉద్యోగాలు భర్తీ విద్యా భరోసా నిరుద్యోగ భృతి రైతు రుణమాఫీ రైతు భరోసా కౌలు రైతులకు భరోసా మహిళలకు 2500 విద్యార్థినులకు స్కూటీలు కొత్త రేషన్ కార్డులు బీసీ డిక్లరేషన్ కులగణన ఇందిరమ్మ ఇండ్లు ఫీజు రియంబర్స్మెంట్ అంటూ 420 హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసగించి వారి విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని కావున 27న జరగబోవు ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ పాలనకు అద్దంపడతాయని మేధావులందరు కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని విద్యార్థుల తరపున పట్టభద్రుల తరపున టీచర్ల తరపున వారి సమస్యలను శాసనమండలిలో ప్రశ్నించాలంటే బలమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మందలో ఒకరిగా ఉంటారు తప్ప మండలిలో ప్రశ్నించరు కాబట్టి కమలం పువ్వు గుర్తుపై మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకలైన చిన్నమైల్ అంజిరెడ్డి మల్కా కొమురయ్యను భారీ ఆధిక్యంతో గెలిపించి శాసనమండలికి పంపాలని కోరారు.

# శివ శివ మార్కండేయ టెంపుల్ రంజోల్

ఫోకస్ న్యూస్ ( జహీరాబాద్ ) ఫిబ్రవరి 26



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలము రంజోల్ గ్రామంలో శివ భక్త మార్కండేయ టెంపుల్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి ఆలయంలో స్వామివారి దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆ యొక్క స్వామివారిని ఉదయం నుండి సాయంత్రం వరకు రుద్రాభిషేకము బిల్వార్చన ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకొని అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో భక్తులందరికీ కనువిందు చేస్తూ చిన్నారులతో చక్కటి భరతనాట్యము ప్రదర్శనము ఏర్పాటు చేయడం జరిగినది. శివ మార్కండేయ టెంపుల్ వచ్చేటటువంటి భక్తులందరూ కూడా ఆ యొక్క నాట్య ప్రదర్శన చూసి తిలకించి ఎంతో ఆనందించడం జరిగినది. భరతనాట్యం ప్రోగ్రాం ఏర్పాటు జహీరాబాద్ గంజి మంజులత ప్రకాష్ ఆర్ట్స్ వారిచ్చే ప్రోగ్రాం జరపడం జరిగింది.

# లక్ష్మీ గణపతి ఆలయంలో త్రివేణి సంగమ జల ప్రోక్షణ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష్మీ గణపతి దేవాలయం వనపర్తి గుడినందు ,,మహా కుంభ మేలనుండి తీసుకువచ్చిన త్రివేణి సంగమం జలాలను ..శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామిచే మంత్రోపదేశం చేసిన జలాలను ఆలయ ప్రధాన అర్చకులు గణేశ్ యార్లపాటికి, వేదపండితులు



ధీరజ్ శర్మ యార్లపాటి అధ్యక్షులు మారం బాలకృష్ణ దంపతులకు .ప్రధాన కార్యదర్శి రాకాసి శ్రీనివాస రెడ్డి దంపతులకు అందజేశారు.